


# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

గురువారం,13 నవంబర్ 2025

8 పేజీలు


## అర్హులైన ప్రతి ఒక్కరికి
# పక్కా ఇళ్లు

- నిడదవోలు 116 మంది లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్
- నిడదవోలు నియోజకవర్గంలో 41 వేల మందికి ఇల్లు మంజూరయ్యాయని వెల్లడి
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వాటాగా ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు అందిస్తున్నామని స్పష్టం
- ఒక్క ఇంటి నిర్మాణంపై గత ప్రభుత్వం ఇచ్చిన సొమ్ము కంటే అదనంగా రూ.74,000 అందిస్తున్నామని వివరణ



**నిడదవోలు,మేజర్‌న్యూస్ :** ఇల్లు లేకుండా ఏ పేదవారు ఉండకూడదు అన్న సదుద్దేశంతో,ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలన్న ధ్యేయంతో సంతృప్త స్థాయిలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం 2.0క్రింద నిడదవోలు నియోజకవర్గంలో 41,000 ఇళ్లు మంజూరు చేసినట్లు మంత్రికందులదుర్గేష్ వెల్లడించారు. బుధవారం నిడదవోలు నియోజక వర్గం రోటరీ కళ్యాణ మండపం నందు ఏర్పాటు చేసిన గృహప్రవేశ, భూమి పూజ, గృహనిర్మాణం మంజూరు పత్రాల పంపిణీ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈమేరకు సొంతస్థలాలు ఉండి ఇళ్లు నిర్మించుకునేందుకు ముందుకు వచ్చిన116మంది లబ్ధిదారులకు ఇళ్లనిర్మాణఅనుమతి పత్రాలు ప్రదానం చేశారు. గత ప్రభుత్వం ఒక్క ఇంటి నిర్మాణానికి 1.80 లక్షలు మంజూరు చేస్తే అవి పేద ప్రజల ఇంటి నిర్మాణానికి సరిపోవని గుర్తించి

- తరువాయి 2లో..

## కూటమి ప్రభుత్వంలో నెరవేరుతున్న
# పేదల సొంత కళ

**– సాముహిక గృహ ప్రవేశ కార్యక్రమంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో పేద వర్గాల సొంత కళ నెరవేర బోతుందని, ప్రతి ఒక్కరికి సొంత ఇంటికళ నెరవేర్చాలనే ఎన్టీఆర్ ఆశయాన్ని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని కాకినాడసిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక 10&12 డివిజన్ పరలోవపేట పూలే పాకులు, దుమ్మల పేట తారకరామ నగర్ నందు పిఎంఎవై పథకంద్వారాగృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులుచేతశాసనసభ్యులు వనమాడి కొండబాబు సామూహికగృహ ప్రవేశాలు నిర్వహించి అనంతరం గృహ లబ్ధిదారులకు గృహ నిర్మాణ మంజూరు పత్రాలు అందజేశారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, కర్రిపద్మశ్రీ పాల్గొన్నారు. సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే గృహ నిర్మాణానికి మొదలుపెట్టి నేడు రాష్ట్రవ్యాప్తంగా 3లక్షల గృహాలు పూర్తిచేసి గృహ ప్రవేశాల మహోత్సవాలను నిర్వహించుకోవడం జరుగుతుంది, గత వైసిపి ప్రభుత్వం గృహ రుణాలను అందించకుండా 920 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టిందని, గత వైసిపి ప్రభుత్వం పేదల సొంత ఇంటి కళకు తాళం వేస్తే నేడు కూటమి ప్రభుత్వం పేదవాడి సొంత ఇంటికల నెరవేర్చి ప్రతి కుటుంబం సంతోషంతో జీవించడానికి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాల పేరుతో దోచుకున్నారని, నేడు కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేరుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్

- తరువాయి 2లో..

## నిర్వాసితుల సమస్యలపై
# రాష్ట్ర మంత్రి లోకేష్‌కు వినతి



**రంపచోడవరం, మేజర్‌న్యూస్ :** 'పోలవరం' ప్రాజెక్టు సమస్యల గురించి రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను దేవీపట్నం మండల టిడిపి నాయకులు లంక హరిబాబు, పాసాల సతీష్, నాగార్జున, నిర్వాసితులు కలిసారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన దేవీపట్నం మండలంలో పోలవరం ప్రాజెక్టులో ముంపున గురైన 44 గ్రామాల నిర్వసితుల సమస్యలను మంగళగిరి టిడిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం మంత్రి నారా లోకేష్‌కు సమస్యలను వివరించారు. దేవీపట్నం నిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్ట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఆర్అండ్ఆర్ ఇవ్వాలని కోరారు. 18 సంవత్సరాల నిండిన యువతీ, యువకులకు అర్హుల జాబితాలో చేర్చాలని కోరారు. దేవీపట్నం పునరావాస కాలనీలో వివాదంలో ఉన్న 9 ఎకరాల ఇళ్ల స్థలాన్ని, పూడిపల్లి పునరావాస కాలనీలో ఉన్న 2 ఎకరాల స్థలాన్ని కాంట్రాక్టర్ కు అప్పగించి ఇళ్ల నిర్మాణం చేపట్టాలి. మండలంలో సుమారు 1200 మంది అర్హులైనప్పటికీ చిన్నచిన్న కారణాలు చూపిస్తూ అనర్హులుగా అధికారులు చూపిస్తున్నారన్నారు. అలాగేనిర్వాసితులకుఉపాధి కల్పించడానికి ట్రైబ్ నాన్ డ్రైవ్‌కు ఏదైనా

- తరువాయి 2లో..



## పేదల సొంతింటి కల సాకారం వైపు కూటమి ప్రభుత్వం పటిష్ఠంగా
# ముందుకు సాగుతోంది

**–ప్రతి పేదవాడికి గూడు అందించాలన్న ఎన్టీఆర్ ఆశయసాధనలో సీఎం చంద్రబాబు – ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు**

**కొవ్వూరు,మేజర్‌న్యూస్ :** పేదల సొంతింటి కల సాకారం అయ్యేలా చర్యలు వేగవంతం చేస్తున్నామని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వర రావు తెలిపారు. కొవ్వూరు పట్టణం 1వ వార్డు శ్రీరామకాలనీలో గృహ లబ్ధిదారులు యాదగిరి నూకరత్నం ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో ఆయన పాల్గొని తాళాలు అందజేశారు. అనంతరం గృహలబ్ధిదారులకు ఇళ్ల పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు పేదల గృహప్రవేశాలు జరగడం చారిత్రాత్మక ఘట్టం. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) పథకం కింద మన ఇల్లు–మన గౌరవం కార్యక్రమం ద్వారా ప్రతి అర్హత కలిగిన పేద కుటుంబానికి

- తరువాయి 2లో..

## పేదల సొంతింటి కల
# నెరవేర్చడమే లక్ష్యం

- కమిషనర్ రాహుల్ మీనా
- పేదల కళ్లల్లో ఆనందం చూస్తున్నాం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పేదలందరికీ సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు వెళ్తున్నాయని రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న 3లక్షల గృహప్రవేశాల కార్యక్రమంలో భాగంగా, నగరంలోని 46వ వార్డులో నిర్వహించిన సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణతో

- తరువాయి 2లో..

# అధికారుల నిర్లక్ష్యం వల్ల అవిశ్వాసం వాయిదా



సామర్లకోట, మేజర్ న్యూస్ : అధికారుల నిర్లక్ష్యం దానికితోడు కౌన్సిల్ సభ్యులు అంటే కనీస గౌరవం లేకపోవడం వల్లే తాము చైర్మన్ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం 2 సార్లు వాయిదా పడిందని సామర్లకోట మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజస్ పేర్కొన్నారు. సామర్లకోట మున్సిపల్ చైర్మన్ పై కౌన్సిల్ సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానానికి సంబంధించి బుధవారం సమావేశం జరగాల్సి ఉంది. అయితే హై కోర్టు ఆదేశాల మేరకు సమావేశాన్ని నిర్వహించలేమని కమీషనర్ శ్రీ విద్య పేర్కొనడంతో వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజస్, సీనియర్ కౌన్సిలర్ ఆవాల లక్ష్మీ నారాయణ, జట్లా మోహన్, రెడ్నం సునీత తదితర సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తమకు అవిశ్వాసానికి సంబంధించిన సమావేశానికి గాను నోటీసులు అందాయని సమావేశం నిర్వహించరాదని హై కోర్టు ఉత్తర్వులు తమకు అందలేదని పట్టుబట్టారు. దీనిపై కమీషనర్ మాట్లాడుతూ రాత్రి ఆలస్యంగా నోటీసులు రావడం జరిగిందని ఐతే అవి =ఊా పరిధిలో ఉండటంతో సభ్యులకు అందచేయడం ఆలస్యమైందని పేర్కొన్నారు. దీనిపై సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ కౌన్సిల్ సభ్యులు అంటే గౌరవం లేకుండా.పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దీనిపై సుమారు 3 గంటల పాటు చర్చ జరిగింది. అనంతరం మెజార్టీ సభ్యులు సమావేశానికి హాజరైనట్టు అధికారులు తమకు =ఊా నుండి సంబంధిత లేఖలు ఇస్తే తాము ఇక్కడినుండి వెళ్తామని పేర్కొనడంతో కమీషనర్ =ఊాతో ఫోన్ లో మాట్లాడి =ఊా సంతకంతో కూడిన లేఖలను సభ్యులకు అందచేశారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజస్ మాట్లాడుతూ తాము అభివృద్ధికి ఎప్పుడూ ఆటంకం కాదని పేర్కొంటూ అధికారుల నిర్లక్ష్య వైఖరి. కారణంగానే అవిశ్వాస సమావేశం 2 సార్లు వాయిదా పడిందని అన్నారు.

అధికారుల వైఖరిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఇదే పరిస్థితి కొనసాగితే కౌన్సిల్ సభ్యులు అందరూ మూకుమ్మడిగా రాజీనామాలు చేస్తామని హెచ్చరించారు.

## మండల టీడీపీ ఉపాధ్యక్షులుగా సూరిశెట్టి సురేష్, జెట్టి మధు





రాజవొమ్మంగి, మేజర్ న్యూస్: :మండల టీడీపీ ఉపాధ్యక్షులుగా సూరిశెట్టి సురేష్, జెట్టి మదులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్దమండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజుఅధ్యక్షతన సీనియర్ నాయకులు శివరామ చంద్రరాజు, ముప్పన కేశవ్, గణజాల తాతారావు,లోతా లక్ష్మణరావు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది.

పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తిస్తుందని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు అన్నారు. సురేష్ మధు, లను అభినందించారు.

## మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిగా వాసంశెట్టి గంగాధర్

**తెలుగు యువత అధ్యక్షునిగా భారంగి అనుదీప్**





రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :మండల టీడీపీ ప్రధాన కార్యదర్శిగా వాసంశెట్టి గంగాధర్, తెలుగు యువత అధ్యక్షులు గా భారంగి అనుదీప్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రమైన రాజవొమ్మంగి లోమండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజుఅధ్యక్షతన సీనియర్ నాయకులు శివరామ చంద్రరాజు, ముప్పన కేశవ్, గణజాల తాతారావు,లోతా లక్ష్మణరావు ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక జరిగింది.

పార్టీలో కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తిస్తుందని ఈ సందర్భంగా టీడీపీ నాయకులు అన్నారు. గంగాధర్, అనుదీప్‌లను అభినందించారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

మొదటిపేజి తరువాయి

కలిసి పాల్గొన్నారు. సభాధ్యక్షులు రాజమండ్రి అర్బన్ శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రధాన మంత్రి ఆవాస్ యోజన 2.0 పథకంలో భాగంగా రాజమహేంద్రవరం నగరంలో రూ.2.5 లక్షల యూనిట్ విలువతో 465 గృహాలను కూటమి ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. గత 17 నెలల్లో రూ.14.95 కోట్ల వ్యయంతో 3,097 ఇళ్లను నిర్మించి పేదలకు అందించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం చట్టబద్ధత లేకుండా ఇళ్లను నిర్మించి పేదలను మోసం చేసిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం చట్టబద్ధత కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, అర్బన్ ప్రాంతాల్లో 2 సెంట్ల స్థలంతో ఇళ్లను కేటాయించే కార్యక్రమాన్ని ప్రారంభించ బోతుందని చెప్పారు. లబ్ధిదారులకు ఉచిత ఇసుక పథకం కింద ఒక్కో ఇంటికి 20 టన్నుల ఇసుకను ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అదనంగా, గృహ నిర్మాణ సాయాన్ని పెంచి ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000, పీవీజీటీ వర్గాలకు రూ.1 లక్ష అదనంగా ఇవ్వడం జరుగుతోందని వివరించారు. తద్వారా నగరంలోని 3,097 లబ్ధిదారుల్లో 747 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలవారికి అదనంగా లాభం చేకూరిందన్నారు. "కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలతో ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరుస్తోంది" అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ రాహుల్ మీనా మాట్లాడుతూ"ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు నేడు సామూహిక గృహప్రవేశాలను నిర్వహించడం ఆనందకర విషయం అన్నారు.

జిల్లాలో గత 18 నెలల్లో రూ.36 కోట్ల వ్యయంతో 8,700 ఇళ్లు నిర్మించగా, నగర పరిధిలో రూ.15 కోట్లతో 3,097 ఇళ్లు పూర్తిచేయడం జరిగింది. ప్రభుత్వం లబ్ధిదారుల ఖాతాల్లో ప్రతి దశలో నిధులు సమయానికి జమ చేస్తోంది. సొంత స్థలం ఉన్న పేదలు ఎవరైనా సచివాలయా లను సంప్రదిస్తే, అర్హతకు అనుగుణంగా ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ మాట్లాడుతూ, "గత ప్రభుత్వం పేదలకు ఇళ్లు కేటాయించి, నిర్మాణం పూర్తి చేయకుండా మొక్కుబడిగా వదిలి పెట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం 17 నెలల్లోనే 3 లక్షల ఇళ్లు పూర్తిచేసి పేదలకు తాళాలు అందించడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టం" అని అన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కా ఇళ్లు

మొదటిపేజి తరువాయి

కూటమి ప్రభుత్వం 74 వేల రూపాయలు పెంచి 2.50 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి సబ్సిడీరూపంలోఅందిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంనిర్ణయంతోనిడదవోలు నియోజక వర్గంలో 626 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మించుకునే ప్రతిపేదవాడికి కేం ఈ సందర్భం గా ఇళ్ల నిర్మించుకునే ప్రతి పేదవాడికి ఇంటి నిర్మాణానికి రూ.2.50లక్షలు అందిస్తున్నామని, అందులో కేంద్ర వాటా 1.50 లక్షలు కాగా, రాష్ట్ర వాటా ఒక లక్ష రూపాయలని తెలిపారు.పునాది స్థాయిలో, రూఫ్ లెవెల్, రూఫ్ కాస్టింగ్ స్థాయిల్లో ఇలా ఒక్కో దశలో 60,000 చొప్పున అందిస్తామని ఇల్లు పూర్తయిన వెంటనే 70000 అందిస్తామని, మొత్తంగా రూ. 2.50 లక్షలు పేదవారి ఇంటి నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అందిస్తున్నట్లు మంత్రి కందుల దుర్గేష్ వివరించారు. ప్రస్తుతం నిడదవోలు నియోజకవర్గం రూరల్ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక సర్వే జరుగుతోందని, త్వరలోనే వారికి కూడా ఇళ్ల నిర్మాణ అనుమతి పత్రాలు జారీ చేసి ఇళ్లు నిర్మించుకునేందుకు డబ్బులు మంజూరు చేస్తామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రజలందరికీ ఇళ్ల నిర్మాణం చేయాలన్న ఉద్దేశంతో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం 2.0ను సీఎం చంద్రబాబు నాయుడు శ్రీ సత్య సాయి జిల్లాలో ప్రారంభించారన్నారు.

సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని వెల్లడించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భూపతి ఆదినారాయణ, కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఏఎంసీ చైర్మన్, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ సౌజన్య, కూటమి నాయకులు, గృహాలబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదల సొంత కల

మొదటిపేజి తరువాయి

శాఖపిడి ఎన్.వి.వి.సత్యనారా యణ, డీఈ సత్యనారాయణ రెడ్డి, ఈఈ వై.శ్రీనివాస్, ఏఈ సోమిరెడ్డి, సురేష్ కుమార్, స్థానిక నాయకులు తుమ్మల సునీత రమేష్, ఎరిపిల్లి రాము, మూగు రాజు, తుమ్మల కొండలరావు, చోడిపిల్లి సతీష్, మోస పేతురు, మాదే అంద్రియ్య, మోస యేసేబు, గంపల లక్ష్మణరావు,దిబ్బదపోలరాజు తదితరులు పాల్గొన్నారు.

### నిర్వాసితుల సమస్యలపై రాష్ట్ర మంత్రి లోకేష్‌కు వినతి

మొదటిపేజి తరువాయి

ఉపాధి కల్పించాలని, కోరారు. త్వరలోనే నిర్వాసితులకు గృహ నిర్మాణం చేపడతామని పునరావాస కాలనీ నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తానని అధికారులతో మాట్లాడతానని ఈసందర్భంగా మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

### పేదల సొంతింటి కల సాకారం వైపు కూటమి ప్రభుత్వం పటిష్ఠంగా ముందుకు సాగుతోంది

మొదటిపేజి తరువాయి

సొంత ఇల్లు కల్పించాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఎన్టీఆర్ వారసత్వాన్ని కొనసాగిస్తూ, ప్రతి పేద వాడికి 'కూడు–గూడు–గుడ్డ' అందించాలనే ఆశయంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పథకాలను రూపకల్పన చేశారు" అన్నారు.కొవ్వూరు పట్టణ అర్బన్ పరిధిలో 2,826 ఇళ్ల నిర్మాణానికి రూ.40.21 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి బాధ్యతలు స్వీకరించిన వెంటనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించి, కేవలం 16 నెలల్లో 3 లక్షల ఇళ్లు పూర్తిచేసి పేదలకు తాళాలు అందజేయడం చారిత్రాత్మక విజయమని చెప్పారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఇళ్ల నిర్మాణం ఆగకుండా ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోందని వివరించారు.

### ఈ నెల 14 నుండి గ్రంధాలయ వారోత్సవాలు

**– లైబ్రేరియన్ నాగరాజు**

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా గ్రంధాలయ సంస్థ అధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం పట్టణంలో ప్రథమ శ్రేణి శాఖా గ్రంధాలయంలో ఈ నెల 14 నుండి 20వ తేది వరకు 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయాధికారి పాలంకి నాగరాజు తెలిపారు. ఆయన వెంట సింగం బుల్లియ్య, తదితరులు పాల్గొన్నారు.

# గోకవరం మండలంలో పీఎం అవాస్ యోజన - 2.0 గృహప్రవేశాలు ఘనంగా

- పేదవారి స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్న కూటమి ప్రభుత్వం
- కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ కీర్తి చేకూరి
- కొత్తపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గోకవరం,మేజర్న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గంలోని గోకవరం మండలం కామరాజుపేట గ్రామంలో బుధవారం పలు అభివృద్ధి పనులు, గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ పాల్గొని పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.

**-ప్రభుత్వం కలను నిజం చేస్తోంది - ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్**

కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ "పేదవారి స్వంత ఇంటి కల సాకారం అయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషిస్తున్నారన్నారు. ఎవీ అవాస్ యోజన 2.0 ద్వారా ఇంకా పూర్తికాని ఇళ్ల నిర్మాణానికి కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలు చేయూత అందిస్తున్నాయి," అని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చొరవతో జల జీవన్ మిషన్ కింద కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చినట్లు చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వకపోవడంతో కేంద్ర గ్రాంట్ చేసిన 21 వేల కోట్ల రూపాయలలో 16 -18 వేల కోట్ల రూపాయల నిధులు వెనక్కి వెళ్లిపోయాయని ఆయన పేర్కొన్నారు.

**-జిల్లాలో 8,773 లబ్ధిదారులకు గృహప్రవేశాలు - కలెక్టర్ కీర్తి చేకూరి**

"తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 8,773 మంది లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకుని నేడు గృహప్రవేశాలు చేసుకుంటున్నారని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ప్రధాన మంత్రి అవాస్ యోజన- అర్బన్ కింద రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు మున్సిపాలిటీల పరిధిలో 800 ఇళ్లు మంజూరు అయ్యాయన్నారు. యూనిట్‌కి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నందున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఇళ్లు లేని పేద వారినీ గుర్తించి, అర్హులైన ప్రతి కుటుంబానికి కొత్త ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా జిల్లా వ్యాప్తంగా సర్వే చేపట్టడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. అర్హత కలిగిన ఉన్న వారు పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.


# నిరుపేద వర్గాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** కూటమి అధికారంలోకి వచ్చాక అర్హులైన వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని, దీనితో నిరుపేద, మధ్యతరగతి వర్గాలకు అండ లభిస్తుందని జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ వ్యాఖ్యానించారు. బుధవారం స్థానిక రావులమ్మ నగర్‌లోని టిడిపి కార్యాలయంలో జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని జగ్గంపేట మండలం 5, కిర్లంపూడి 4, గోకవరం7, గండేపల్లి మండలం 4 మొత్తం 20 చెక్కులు 20 లక్షల 56 వేల రూపాయలు చెక్కుల రూపంలో లబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ, ఇటు ఇన్సూరెన్స్ లభించని రోగులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో తోడ్పాటు అందిస్తుందన్నారు అని నవీన్ అన్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు ఎక్కువ మొత్తంలో జగ్గంపేట నియోజకవర్గానికి తీసి రావడానికి ఆయన చాలా కష్టపడుతున్నారని అన్నారు. జగ్గంపేట నియోజకవర్గంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అర్హులందరికీ పారదర్శకంగా చెక్కుల పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, పోతుల మోహనరావు, కొత్త కొండబాబు, బస్వా వీరబాబు, అడబాల భాస్కరరావు, దేవరపల్లి మూర్తి, చదరం చంటిబాబు, బుర్రి సత్తిబాబు, దిడ్డి శ్రీను, పీల మహేష్, బస్వా చిన్నబాబు, రాయి సాయి , తూము కుమార్, కుర్ల చిన్నబాబు, వెలమాటి కాశి, సూరిశెట్టి వెంకట శివ, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ సరికాదు

- ర్యాలీగా వెళ్లి తాహసిల్దార్‌కి వినతి పత్రం అందించిన మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** పిపిపి విధానం ద్వారా మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ నేతృత్వంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిరసిస్తూ భారీ ర్యాలీ నిర్వహించి అనపర్తి తాహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడా మెడికల్ కాలేజీల పిపిపి విధానం లేదని అన్నారు.

ప్రభుత్వం ప్రైవేటీకరణ చేపట్టడంతో పేద విద్యార్థులు ఇబ్బందుల్లో పడతారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ప్రైవేటీకరణ వెనక్కి తీసుకోవాలని నిర్ణాణంలో ఉన్న అన్ని మెడికల్ కాలేజీల పూర్తి చేసి వాటిని పూర్తిగా ప్రభుత్వ విధానంలోనే కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రజలను అణచివేసే ప్రయత్నం చేయడం పట్ల ఆక్షేపణ వ్యక్తం చేశారు. ఈ నిరసన ర్యాలీ లో పెద్ద ఎత్తున పాల్గొన్న పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని కలుషితం చేసే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై గత 5 నెలలుగా అవగాహన కల్పిస్తున్న ప్పటికి కొంతమంది విక్రయాలు చేస్తున్నారని, అటువంటి షాపులపై దాడులు నిర్వహించగా, సుమారు 200 కెజిల ప్లాస్టిక్ కవర్ సంచులు పట్టుబడ్డాయని, మున్సిపల్ కమీషనర్ కె.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వారం రోజులుగా పెద్దాపురం పురపాలక సంఘంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో శానిటరీ సెక్రటరీలు, మేస్త్రిలు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేయగా, ప్లాస్టిక్ అమ్ముతున్న వర్తకుల నుండి రూ.18,500/- జరిమానా విధించడం జరిగిందని కమీషనర్ తెలిపారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పురపాలక సంఘంలో సంపూర్ణ నిషేధం కొనసాగుతుందని, ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ మార్గంగా గుడ్డ సంచులను వాడుకునేలా వర్తకులు, విక్రయదారులను ప్రోత్సహించడం జరుగుతుందని, కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ కార్యదర్శులు దుర్గాప్రసాద్, వరప్రసాద్, జయరామ్,నానాజి, హైమ, ప్రత్యూష, భవాని, పాల్గొన్నారు.

## లబ్బర్తిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని లబ్బర్తి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి చక్రధర్ మాట్లాడుతూ రైతులు అందరు పంట నమోదు చేయించుకోవాలని తెలియచేయడం జరిగింది. అలానే రైతులు రబీలో కూడా పంటలు వేసుకోవలని ప్రభుత్వంవ్యవసాయ శాఖ ద్వారా మినుములు, నువ్వులు విత్తనాలు అందించడం జరుగుతుందని ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని రబీలో పంటలు వేసుకోవాలన్నారు.. అనంతరం పొలాలు పరిశీలించటం జరిగింది. ఆకు చుట్టు పురుగు మరియు తెల్ల కంకి ఎక్కువగా ఉన్నట్లయితేఒక ఎకర పొలంకి 60ఎంఎల్ క్లోరాంట్రానిలిప్రోల్ 18.5% ఎస్‌సి మందును 200 లీటర్లు నీటిలో కలుపుకుని పిచ్చికారి చేసుకోవాలని ఏవో చక్రధర్ రైతులకు వివరించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరికి మద్దతు ధర పొందండి

- వరికి మద్దతు ధర (సాధారణ) రూ.1777/-
- పిఠాపురం సబ్ డివిజన్ ఏడిఏ పి.స్వాతి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరిని అమ్మి తగిన మద్దతు ధర పొందాలని పిఠాపురం ఏడిఏ పి. స్వాతి పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సార్వా సీజన్లో ప్రభుత్వము నిర్ణయించిన కనీస మద్దతు ధర తేమ 17 శాతం, నిబంధనలతో సాధారణ రకము 75 కేజీలకు రూ.1777/- రూపాయలు మరియు గ్రేడ్ ఏ రకము 75 కేజీలకు రూ.1792 /- గా నిర్ణయించడమైనదని, కావున రైతులు ఎవరు కూడా కనీస మద్ద తు ధర తక్కువ రాకుండా ధాన్యాన్ని అమ్ముకోవద్దని తెలియజే యుచున్నామన్నారు. రైతులు ఈ విషయమై గ్రామాలలో ఉన్న రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి మద్దతు ధర పొందవలసిందిగా కోరారు. ఈ సార్వా సీజన్లో పిఠాపురం సబ్ డివిజన్లో ని పిఠాపురం మండలంలో 23, గొల్లప్రోలు మండలంలో 8 మరియు యు. కొత్తపల్లి మండలంలో 13 కలిపి మొత్తం 44 ధాన్యం కొనుగోలు కేంద్రములు ప్రారంభమైనవని, ప్రతి కేంద్రమునకు సంబంధించి టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటరు మరియు హెల్పర్ నియమించినట్లు తెలిపారు.

సూర్య www.suryaa.com
మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678
అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమాల్లో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన సదస్సు మరియు ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కరకుదురు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం కార్యక్రమాలలో భాగంగా హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహన ఫ్లాష్ మాబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి విచ్చేసిన ఇంటెన్సిఫైడ్ ఐఈసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్ ద్వారా ప్రాజెక్టు మేనేజర్ దుర్గా భవాని హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది ? ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబందం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, కండోమ్ యొక్క ఉపయోగము గూర్చి, హెచ్.ఐ.వి, ఎయిడ్స్ చట్టం 2017, ఏ ఆర్ టి మందుల లభ్యత , నాకో యాప్ ,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి విద్యార్థులకు , గ్రామ ప్రజలకు తెలియజేశారు. కరకుదురు ఎమ్ ఎల్ హెచ్ పి ఎం సుధారాణి మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తూ, నిర్మూలనలో ఆశా వర్కర్లు చేస్తున్న సేవను గురించి వివరించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మరియు చేంజెస్ ఏన్ జీ ఓ, అవుట్ రీచ్ స్టాఫ్ కె కావ్య, ఎం అనూష, కరకుదురు గ్రామ ఏఎన్ఎం ఎం తలుపులమ్మ, ఆశా వర్కర్స్ డి చిట్టి పాప, ఎం చంద్రకళ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు గ్రామపంచాయతీ కార్యాలయం నుండి, దుర్గమ్మ గుడి సెంటర్ రామాలయం మీదుగా ర్యాలీ నిర్వహించారు. రామాలయం సెంటర్ కోడలి వద్ద ఫ్లాస్మాబ్ నిర్వహించారు. హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి,స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుధాకర్, యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ వి సత్యనారాయణ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని, గ్రామస్తులు మరియు ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## 3 రోజుల్లో ఆరు భాషలు - నిజమేనా?

## అపోహలను తొలగించిన సామర్లకోట ప్రతిభ విద్యార్థుల బహుబాషా ప్రదర్శన

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** ఫ్రెంచ్, జర్మన్ , స్పానిష్ , ఇటాలియన్, జపనీస్, ఇంగ్లీష్ భాషలలో బేసిక్స్ వాక్యనిర్మాణం నేర్చుకుని బేసిక్స్ అన్నీ పాటల్లా పాడి 3 రోజుల్లో 6 భాషలు వాక్య నిర్మాణం వరకు నేర్చుకోడం సాధ్యం అని నిరూపించారు. సామర్లకోట ప్రతిభ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం వారు పోలిగ్లోట్ ఆఫ్ ఇండియా మరియు ఫ్రెంచ్ నవలిస్ట్ అయిన వెంకట్ పూలబాలను ఆరు భాషల శిక్షణ నిమిత్తం ఆహ్వానించారు. ఈ 3 రోజుల ఆరు భాషల శిక్షణా కార్యక్రమంలో ప్రతిభ విద్యానికేతన్ పిల్లలు ఆరు భాషలను చాలా చక్కగా నేర్చుకున్నారని పూలబాల చెప్పారు. ఫ్రెంచ్ , జర్మన్ , స్పానిష్ జపనీస్, ఇటాలియన్, ఇంగ్లీష్ భాషలను నేర్చుకున్న విద్యార్థులు భాషల ప్రకారం గ్రూప్స్ గా ప్లకార్డ్స్ పట్టుకొని కెమెరా ముందుకు వచ్చి వేదికపై తమ భాషలను అద్భుతంగా ప్రదర్శించారు.ప్రతిభ విద్యా సంస్థల ఎస్వివిజి అధినేత ఎస్ వివిజి ప్రకాష్ మాట్లాడుతూ దేశీయ భాషలతో పాటు ఇతర భాషలు నేర్చుకోవడం పట్ల ప్రేరణ, అవగాహన కల్పించడం ద్వారా ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్ కు బలమైన పునాది




ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని తెలిచేస్తూ పోలిగ్లోట్ ఆఫ్ ఇండియా పూలబాలను అభినందించి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం ప్రతిభ కరస్పాండెంట్ సుధారాణి ప్రకాష్ , ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు నిరసనగా వైఎస్సార్సీపీ ప్రజా ఉద్యమం



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశం మేరకు ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ సెంటర్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ర్యాలీ, ధర్నా నిర్వహించి ఆర్డిఓ మల్లిబాబుకి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకర పీపీపీ (పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో 10 మెడికల్ కాలేజీలను ప్రైవేట్ రంగానికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించడం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయడమే అంటూ పేర్కొన్నారు. కాలేజీల నిర్మాణం కోసం ప్రభుత్వ ఖర్చుతో ఏర్పాటైన ఈ విద్యా సంస్థలను ప్రైవేటీకరణ చేయడం అన్యాయమని, అందులో పేద విద్యార్థులకు నష్టమని నేతలు అభిప్రాయపడ్డారు. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్న ఈ ఉద్యమం ద్వారా, ప్రభుత్వ నిర్ణయం పునరాలోచించే అవకాశం ఉందని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం కాలేజీల నిర్మాణంలో చూపిన పట్టుదల, ప్రజలకు అందుబాటులో వైద్య విద్యను ఉంచాలనే ప్రభుత్వ సంకల్పాన్ని తగిన విధంగా నిలబెట్టాలనే ఉద్దేశంతో ఈ ఉద్యమం కొనసాగుతుందన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ పాత్రవిప్పర్తి వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పలువురు ప్రజా ప్రతినిధులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు నడిపించారు.

మెడికల్ కాలేజీలను ప్రజలకు అందుబాటులో ఉంచే చర్యలకు ప్రజల మద్దతు కూడా ఈ కార్యకమంలో స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో వైసిపి నగరఅధ్యక్షురాలు సుంకర శివప్రసాన్నసాగర్, మాజీ కూడా చైర్మన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి (కుమార్), మాజీ కార్పొరేటర్లు కంప్ర బాబి, రోకల సత్య, సంఘాని నందం, అజ్జు, బాల సూరిబాబు, బొదిరెడ్డి పరశురాం, మాజీ మేయర్ పశువులేటి వెంకటలక్ష్మి, బాలత్రిపుర సుందర గుడి మాజీ చైర్మన్ పెద్ది రత్నాజి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం విస్సాపురం గ్రామపంచాయతీలో ఎటపాక మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ఆకుల వెంకట రామారావు (పెద్దోడు) ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు ఆకుల రామారావు (పెద్దోడు ) మాట్లాడుతూ గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలను నిర్మిస్తే ఈరోజు కూటమి ప్రభుత్వం వచ్చాక వాటిని ప్రైవేటీకరణ చేసే కుట్రలు చేస్తుంది. కావున ఈ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల కార్యక్రమాన్ని గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు పిలుపుమేరకు, రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్, నాగులపల్లి ధనలక్ష్మి పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది అని తెలిపారు.ఈకార్యక్రమంలో గుండాలఎంపిటిసిగొంగడి వెంకట రామిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కురినాలవెంకటేశ్వర్లు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు దామెర్ల రేవతి, గుడిమల్ల నాగలక్ష్మి, శీలం నాగేశ్వరరావు, ఆకుల దయాకర్, దారా రమేష్, తెల్లం నవీన్, కురుసం రాజశేఖర్, తెల్లం చిన్న నారాయణ, కొమరం రాము, ఊయిక ప్రసాద్, కొమరం సుధాకర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఆర్టీసి బస్సుల సంఖ్య పెంచాలని సిపిఎం వినతి



**పెద్దాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణానికి వస్తున్న ఆర్టీసి బస్సుల సంఖ్యను పెంచాలని, అలాగే పెద్దాపురం బస్టాండ్ నుండి ఇతర ప్రాంతాలకు బస్‌లు బయలుదేరే విధంగా ఏర్పాటు చేయాలని, రిక్వెస్టు స్టాప్‌లలో బస్‌లు ఆపాలని కోరుతూ, పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో బుధవారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఉచిత బస్ అనేక మంది సద్వినియోగం చేసుకుంటున్నారని, దానికనుగుణంఆ రద్దీ దృష్ట్యా బస్‌ల సంఖ్య పెంచకపోవడంతో ప్రజలు, కళాశాలకు వెళ్ళవలసిన విద్యార్థులు, ఉద్యోగులు, ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, కావున వెంటనే బస్‌ల సంఖ్య పెంచాలని, వారు కోరారు. దీనిలో భాగంగా ఆర్డీఓ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ ఎం.వి.వి.భానుకుమార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు నీలపాల సూరిబాబు,సిరపురపు శ్రీనివాస్, గరగపాటి పెంటయ్య, హనుమంతు, కూనిరెడ్డి అప్పన్న, రొంగల సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**గండేపల్లి,మేజర్‌న్యూస్ :** ము రారి గ్రామానికి చెందిన జాస్తి ధర్మారావు ఇటీవలే మరణిం చడంతో వారి కుటుంబాన్ని, సింగరంపాలెం గ్రామానికి చెందిన బోళ్ల పుల్లయ్య ఇటీవలే మృతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించి వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆయన వెంట గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, క్లస్టర్ ఇంచార్జ్, మురారి గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్, చింతమనేని చంటిబాబు, ఉండవల్లి బుల్లియ్య, గద్దె అబ్బన్న, కంటే వసంతరావు, పోతుల బుల్లియ్య, జాస్తి రాధాకృష్ణ, దాసరి ధనయ్య, చందర్రావు, దొరబాబు, పాలకుర్తి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఐదవ రోజు ప్రత్యేక సేవా శిబిరం









**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల(ఎ),కాకినాడ, జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో పసనపాడు గ్రామం, సామర్లకోట మండలంలో నాలుగు రోజులు విజయవంతంగా సేవా కార్యక్రమం నిర్వహించారని, ఐదవరోజు భాగంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలిపారు. ఈ సందర్భంగా ఐదవరోజు ఉదయం ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలులో 8,9వ తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య, లక్ష్యసాధన అంశాలపై అవగాహన కల్పించినట్లు అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు తెలిపారు. ఇదే రోజులో భాగంగా మధ్యాహ్నం పసనపాడు గ్రామ వీధులలో బ్లీచింగ్ పౌడర్ చల్లి సానిటేషన్ మీద అవగాహన కల్పిస్తారని పసనపాడు సర్పంచ్ చీకట్ల వెంకటేష్ తెలిపారు. గ్రామంలో వాలంటీర్లు ద్వారా తెలిసిన చిన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి తోడ్పడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూలులో జరిగిన ఉన్నత విద్యా లక్ష్యసాధన అంశాలపై ప్రసంగించిన పడాల సూర్యప్రసాద్, ఫౌండర్ పడాల ఛారిటబుల్ ట్రస్ట్ మాట్లాడుతూ విద్యార్థులలో వున్న నిష్కాలమైన అంతఃకరణ శుద్ధిని మేల్కొలిపి, జీవిత లక్ష్యసాధన విజయం తదుపరి అంశాలపై అవగాహన కల్పించారు. జి.చిరంజీవి డీన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ మాట్లాడుతూ డాటాసైన్స్, సైబర్ సెక్యూరిటి అంశాలపై అవగాహన కల్పించారు. స్థానిక సమస్యలు జాతీయ సేవాపథకం ముఖ్య ఉద్దేశ్యం తదుపరి అంశాలపై డా॥ మాణికిరెడ్డి సత్యనారాయణ, మాణికిరెడ్డి హెల్త్‌కేర్ ఫౌండేషన్ ఛైర్మన్ మాట్లాడుతూ 1969 జాతీయసేవా పథకం ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు వున్న పరిస్థితులను, సేవా పథకం ఆవశ్యకతను, వాలంటీర్లుగా విద్యార్థినులు ప్రత్యేక సేవా శిబిరంలో చేయవలసిన సేవా కార్యక్రమాలను వివరించారు. వాలంటీర్లు ఉన్నత స్థానాలకు ఎలా ఎదుగుతారు, వారు అలవరుచుకోవలసిన అంశాలను, అవార్డులను గురించి వివరించి విద్యార్థినులకు ప్రేరణ కల్పించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్, పంచాయితీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ యన్.ముసలయ్య, జాతీయసేవా పథక కార్యనిర్వాహణాధికారి పి.సురేఖదేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్. సత్యవతి, గ్రామప్రజలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇల్లు ఏర్పాటు చేయడమే లక్ష్యం

**– దేవరపల్లిలో సామూహిక గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** పేద ప్రజలకు నిలువనీడనిచ్చే ఆవాసాలను కల్పించడానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఇందుకోసమే ప్రధాని మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఒకేసారి 3లక్షల గృహప్రవేశాల మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రావులపాలెం మండలం దేవరపల్లిలో బుధవారం లబ్ధిదారులు కేతా లక్ష్మీ దుర్గ గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ఆర్డీవో పి.శ్రీకర్‌తో కలిసి పాల్గొన్నారు. వారికి దుస్తులు, స్వీట్లు అందజేసి గృహాలను ప్రారంభించారు. ఇళ్లు లేని అర్హులైన ప్రతీ ఒక్కరికీ గృహనిర్మాణం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు.

# 14న కార్తీక సమారాధన



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా ఉత్తరాది మఠాధిపతులు శ్రీ సత్యాత్మ తీర్థ స్వామీజీ అనుగ్రహంతో స్థానిక గోదారి గుంట జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో ఈనెల 14న కార్తీక సమారాధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మందిర నిర్వాహకులు డాక్టర్ పరశురామ్ తెలిపారు. గత 25 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఈ విశేష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం భగవంతుని అనుగ్రహంతో తొలిసారిగా అద్భుతమైన శ్రీదేవి భూదేవి సహిత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పుష్పాల ఒకరణ పూజ కూడా జరుగుతుందని తెలిపారు. 14 ఉదయం 10 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, ధాత్రి హెూమం, నవగ్రహ హెూమం, పూర్ణాహుతి కార్యక్రమాలు మధ్య పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. అందరూ పాల్గొని కార్తీక దామోదర అనుగ్రహాన్ని పొందాల్సిందిగా ఆయన కోరారు. కార్తీకమాస విశిష్టతపై ప్రవచనము అనంతరం వనభోజన కార్యక్రమం ద్వారా ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. అందరూ పాల్గొనవలసిందిగా విజ్ఞప్తిచేశారు. ఇతర వివరాలకు 9640662837, 9848484192లో సంప్రదించవచ్చన్నారు.

# మండలంలో 250 గృహప్రవేశాలు

**– సొంతింటి కల నిజం చేసిన ఎన్డీఏ ప్రభుత్వం– టిడిపి శ్రేణులు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలో 250 గృహప్రవేశాలు జరిగినట్లు ఆర్డీఓ అంబేద్కర్ అన్నారు. మండలంలోని జడ్డంగి పంచాయతీ చిన్నయ్యపాలెం గ్రామంలో ప్రభుత్వం చే నిర్మించిన గృహాలు గృహప్రవేశ కార్యక్రమంలో రంపచోడవరం ఆర్డీఓ అంబేద్కర్ రిబ్బన్ కట్ చేసి గృహాలు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, తహసీల్దార్ సత్యనారాయణ, హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ అడపా శ్రీకాంత్, వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తెలుగుదేశం నాయకులు ఏ ఎమ్ సీ ఛైర్మన్ లోతా లక్ష్మణరావు,ఏ పి ఐటిసీ డైరెక్టర్ పెద్దిరాజు, సొసైటీ ఛైర్మన్ ముప్పన డింబకేశ్వరరావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు గణజాల తాతారావ్, వాసంశెట్టి గంగాధర్, కోపూరి రత్నం, బారంగి అనుదీప్,చెక్కా పండుబాబు,కంటపురెడ్డి వీరబాబు,గణజాల మల్లిఖార్జున్, ఎలిశెట్టి అప్పన్న, తోట వీరబాబు,జెట్టి మధు, షేక్ బాజీ, పెదిరెడ్ల సత్తిబాబు,సాగిన చిన్నమ్ములు, గూడెం సీత, గూడెం చిన్నాలమ్మ, బత్తిన లక్ష్మీ, పూజారి సత్యవతి, లక్ష్మీ, పంది చిన్నబ్బాయి, గూడెం కృష్ణవి అర్వో నానాజీ, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సన్యాసిరెడ్డి , అగ్రికల్చరల్ అసిస్టెంట్ శ్రీను, బిజెపి మండల పార్టీ అధ్యక్షులులొసులు రాజుబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల టీడీపీ శ్రేణులు మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల నిజం చేస్తూ ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 3,00,192 పేద కుటుంబాలకు ఇళ్ల నిర్మాణాలు జరిగి గృహప్రవేశాలు చేయడం శుభపరిణామం అన్నారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో అందరికీ ఇళ్లే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు

# గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**ఏటపాక, మేజర్ న్యూస్ :** గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి వాసం రాము పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఏజెన్సీలో 1/70 చట్టం పేరుకు మాత్రమే ఉందనీ. కానీ అమలు మాత్రం ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ప్రభుత్వాలు మారుతూనే ఉన్నాయి కానీ ఆదివాసీలు మాత్రం దోపిడీకి గురవుతున్నారన్నారు. జి.వో. నెంబర్–3 రద్దుతో నిరుద్యోగం పెరిగిపోయిందనీ, ఏజెన్సీలో ఉద్యోగ అవకాశాలు కరువయ్యాయన్నారు. ఏజెన్సీ చట్టాలను, మన హక్కులను వారికి గుర్తుచేయాలని,అందుకే మన సమస్యలపై పోరాటాలు చేయడం కోసం మనం ప్రతి మూడేళ్ళకు ఒకసారి ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య ఆధ్వర్యంలో మహాసభ జరుపుకొని నాయకత్వాన్ని ఎన్నుకొని, ఉద్యమ ప్రణాళికలు రూపుదిద్దుకోవాల్సినఅవసరం ఉన్నదన్నారు. రంపచోడవరాన్ని ఏజెన్సీ జిల్లాగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సున్నం శ్రీను, సవాలం శ్రీకాంత్, సోయం దుర్గారావు,దానే పుల్లారావు, దానే ఏసు, చిచ్చడి గోపాల్, పోలమంచి కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులకు వీడియో పునశ్చరణ శిక్షణ





**శంఖవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలంలోని అందరు బూత్ స్థాయి ఎన్నికల అధికార్లు, పర్యవేక్షకులకూ కలిపి దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రత్యేక తీవ్రమైన 2026–2027 పునశ్చరణ శిక్షణను బుధవారం నిర్వహించింది. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఉపతాహసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది.ఒక నిర్దిష్ట అధికార పరిధిలోని నిర్దిష్ట ఎన్నికలకు ఓటు వేయడానికి అర్హులైన వ్యక్తుల జాబితాలను రూపొందించి సంకలనం చేయడం, ఈ జాబితాల సాధారణ విభజన ప్రధానంగా పోలింగ్ ప్రదేశాల్లో ఎన్నికల అధికారుల విధులు, ఇంకా పలు అంశాలపై ఎన్నికల సంఘం పునశ్చరణ చేసింది. ఎన్నికల అధికారులకు తగు మార్గనిర్దేశం చేసింది.ఈసందర్భంగా ఉప తాహసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... మండలంలోని ఐదుగురు ఎన్నికల పర్యవేక్షకుల పర్యవేక్షణలో ప్రతీ బూత్ స్థాయి ఎన్నికల అధికారీ కూడా ప్రతీ ఓటరు ఇంటికీ ఒకటికి రెండు సార్లు ఓటర్ల జాబితాలోని ఓటర్ల పేర్లను పరిశీలించి నిర్ధారణ చేయాలి అన్నారు. అవసరమైన ఓటర్ల విషయంలో మార్పులు, చేర్పులు, సవరణలను అంతర్జాలంలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్టు నిర్దిష్టమైన సమయానికి ఓటర్ల మ్యాపింగ్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికార్లు అందరికీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ పునశ్చరణ శిక్షణలో పాల్గొన్న అందరు ఎన్నికల అధికార్లు అందరికీ ప్రత్యేకంగా వారి హాజరును నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓటర్ల నమోదు అధికారి నాగం సూర్య వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో గిరిజనులకు పక్కా గృహాలు మంజూరు





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు గృహాలు గృహాలు మంజూరు చేయడం జరిగిందని రంపచోడవరం శాసనసభ్యురాలు, ఎస్టీ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీష దేవి పేర్కొన్నారు. రంపచోడవరం మండలం చినగెద్దాడ గ్రామంలో బుధవారం పీఎం జన్మన్ పథకం, గ్రామీణ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు మంజూరు చేసి గృహాలు పూర్తయినవాటిని గృహ ప్రవేశాలకు రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ ముఖ్య అతిథులుగా హాజరై గృహప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు, లెజిస్లేటివ్ చైర్మన్ శ్రీమతి మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి ప్రభుత్వం ఏజెన్సీలో గృహాలు లేని నిరుపేదలను గుర్తించి నిరుపేదలకు గృహాలు మంజూరు చేయడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం డివిజన్లోని ఏడు మండలాల్లో 3344 మంజూరు చేసి పూర్తయిన గృహాలు ఈరోజు గృహప్రవేశాలు చేయడం చాలా గొప్ప సంతోషంగా ఉందని ఆమె అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు గృహాలు ఏర్పాటుకు పెద్దపీట వేయడం జరిగిందని ఆమె అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్వరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో గృహాలు లేని నిరుపేదలను గుర్తించి గృహాలు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. పీఎం జన్మన్, గ్రామీణ పథకాల ద్వారా మంజూరైన గృహాలు పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఆయన అన్నారు. ఒక్కొక్క గృహానికి గ్రామీణ పథకం ద్వారా1,80,000 వేల రూపాయలు చొప్పున అదేవిధంగా పీఎం జన్మన్ పథకం ద్వారా రెండు లక్షల 39 వేల రూపాయలు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అదనముగా లక్ష రూపాయలు మంజూరు చేయడం జరిగిందని ఈ మంజూరైన లక్ష రూపాయలు లబ్ధిదారులకు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గృహాలు లేని నిరుపేదలకు మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ బోర్డ్ చైర్మన్ షేక్ సుభాని, తాసిల్దార్ పి.బాలాజీ, ఎంపీడీవో పి.వి.వి.ఎస్. ప్రసాద్, గృహ నిర్మాణ సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.రవికుమార్, డిప్యూటీ ఇంజనీర్ రామచంద్రమూర్తి, ఏఈ సత్యనారాయణ, ఎపీఎం గొర్లె కిషోర్, స్థానిక నాయకులు స్వప్న కుమారి, ముర్ల అన్నవరం, అన్నిక అప్పారావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలు పటిష్టంగా అమలు చేయండి, అక్రమ కట్టడాలు తొలగించండి

**– సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించిన ఎమ్మార్వో శ్రీనివాసరావుపై చర్యలు తీసుకోండి**

**– పలు సమస్యలపై చింతూరు ఐటిడిపిఓ కు వినతి**

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు మండల కేంద్రంలోని బుధవారం చింతురు ఐటీడీఏలోనీ పిజిఆర్ఎస్ నందు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఐటిడీపీఓ కు ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా పిఓ కు తెలియజేస్తూ చింతూరు డివిజన్ పరిధిలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, చింతూరు మండలాల్లో 396 అక్రమ కట్టడాలను గుర్తుంచి కూడా వాటిని తొలగించడం లేదని తక్షణమే వాటన్నిటి తొలగించాలని కోరారు, అదేవిధంగా 1/70 ఉల్లంఘించి బహుళ అంతస్తులు భవనాలు కడుతున్న వారిపై ఎల్టిఆర్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు అందించారు. నూతనంగా నిర్మాణాలు చేపడుతున్న నాన్ ట్రైబల్స్ కు విద్యుత్ మీటర్లు జారీ చేయవద్దు అని, నాన్ ట్రైబల్స్‌కు గతంలో జారీచేసిన విద్యుత్ మీటర్లు తొలగించాలని ఆయన కోరారు. ఎటపాక మండలంలోని గన్నవరం, గౌరీదేవి పేట, నెల్లిపాక, యట్టపాక, కన్నాయిగూడెం, కూనవరం మండలంలోని, పెద్దార్కుర్, కూటూరు, వి.ఆర్.పురం మండలంలో పెద్ద మట్టపల్లి, చింతూరు మండలంలో ఏడుగురాళ్లపల్లి మొత్తం తొమ్మిది సచివాలయలకు సంబంధించిన డిజిటల్ అసిస్టెంట్లు డిప్యూటేషన్‌పై చింతూరు ఐటీడీఏ ప్రాంగణంలోని ఆర్ అండ్ ఆర్ సెక్టర్‌లో పనిచేస్తున్నారని, దీని మూలాన ఆయా సచివాలయ పరిధిలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే డిజిటల్ అసిస్టెంట్లను వారి సచివాలయాలకు పంపించాలని కోరడమైనది. అలాగే సెప్టెంబర్ 24న కూనవరం ఎమ్మార్వో కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ప్రకారం అక్రమ కట్టడాలు జాబితా ఇవ్వాలని సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేసి ఉండగా అప్పుడు డీటీ ఎమ్మార్వోగా పని చేస్తున్నటువంటి, ప్రస్తుత ఎటపాక ఎమ్మార్వో శ్రీనివాసరావు సమాచార హక్కు చట్టని ఉల్లంఘించి ఉద్దేశపూర్వకంగా సమాచారం ఇవ్వలేదని ఆయనపై సమాచార హక్కు చట్టం నిబంధన ప్రకారం చర్యలు తీసుకోవాలని పిఓ ని కోరడమైనది. చింతూరు సెంటర్లోని జూబ్లీ పార్కుగా పిలవబడి ఫారెస్ట్ శాఖ భూమి నాట్ ట్రైబల్స్ ఆక్రమించుకొని స్థిర నివాసాలు వ్యాపార దుకాణాలు నిర్వహిస్తున్నారని, దీనిపై ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని తెలియజేయడం జరిగింది. ఫిర్యాదులు స్వీకరించిన ప్రాజెక్ట్ అధికారి వారు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దరఖాస్తులను బదిలీ చేయడం జరిగిందని ఆయన పత్రికాముఖంగా తెలియజేశారు.

## ఉండూరు రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మండలం ఉండూరు రైతు సేవా కేంద్రం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ ఏడిఏ కే దుర్గా లక్ష్మీ మరియు మండల వ్యవసాయ శాఖ అధికారి మురళీధర్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుర్గాలక్ష్మి మాట్లాడుతూ జీవన ఎరువుల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది. పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా ద్రవరూప జీవన ఎరువు ఖ=దీ ఉపయోగం ఈ బ్యాక్టీరియా భూమిలోని లభ్యము కానీ పొటాషియంను కరిగించి మొక్కకు అందించును. మొక్క ఎదుగుదలకు కావలసిన హార్మోన్లను కూడా అందించును. వాడే విధానం ఈ కల్చర్ను పశువుల ఎరువు లేదా సేంద్రియ ఎరువుతో కలిపి విత్తనము నాటెప్పుడు లేదా నాటిన వారం రోజుల లోపు పొలములో చల్లవలెను. తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు 1.కల్చర్ను ఎండ వేడిమి తగలని నీడ ప్రదేశంలో మాత్రమే నిర్ణయించవలెను. 2.కల్చర్ను ఏ ఇతర రసాయనక ఎరువులతో కలిపి ఉపయోగించరాదు. 3.కల్చర్ను గడువు తేదీలోపు మాత్రమే ఉపయోగించవలెను. ఈ జీవన ఎరువులు జీవన ఎరువుల ఉత్పత్తి కేంద్రం SM & AR - ఫారం సామర్లకోట ,కాకినాడ జిల్లాలో అందుబాటులో ఉంటుంది అని తెలియచేసారు. ధర 150/- మోతాదు 300-500%ఎశ్రీ ఎకరానికి ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏఈఓ శాంతి కమల, రూప మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ భవిత ,జాయ్ ,రమణ గ్రామంలో నాయకులు కొప్పిరెడ్డి వీరస్వామి ఉండూరు సొసైటీ ప్రెసిడెంట్ బత్సల వెంకటరమణమూర్తి, సలాది తాతాజీ ,కొప్పిరెడ్డి రమేష్ తదితర నాయకులు మరియు రైతులు పాల్గొనడం జరిగింది.

### జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళాలు



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి బుధవారం హైదరాబాద్‌కు చెందిన గొల్లపూడి మారుతీ పట్టాభిరామారావు, శైలజ దంపతులు రూ.50,116లు; మగటపల్లికి చెందిన నామన లక్ష్మణ్, మౌనిక లక్ష్మి దంపతులు రూ.10,116లు; హైదరాబాద్‌కు చెందిన వెలువలి విక్రమ్, పావని దంపతులు రూ.5,116లు విరాళంగా సమర్పించారు. దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. వీరికి ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## ఆత్రేయపురంలో కిమ్స్ ఆసుపత్రి వారి ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం

**– 300 మందికి వైద్య సేవలు**





**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** ఆత్రేయపురం ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం ఎడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ భూపతి రాజు పందేటి సౌజన్యంతో మెగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు అంకాలజిస్ట్ డాక్టర్ అమృత, డాక్టర్ స్వామి తదితరులు పాల్గొని 300 మందికి గొంతు, ఊపిరితిత్తులు, రొమ్ము, సర్వైకల్ ప్రోస్టేట్ క్యాన్సర్లకు స్క్రీనింగ్ పరీక్షలు చేశారు. ఈశిబిరాన్ని చైతన్య సంస్థలఅధినేత కిమ్స్ మెడ్ యునైటెడ్ చైర్మన్ సత్యనారాయణ కే.వి.వి.సత్యనారాయణ రాజు, చైతన్య రాజు, యువ నాయకులు బండారు సంజీవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా జిల్లాలోని వివిధ గ్రామాల్లో వైద్య పరీక్షలు తోపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్థానిక పికానా ఫుడ్స్ అధినేత గ్లోబల్ ఫౌండేషన్ లైసెన్ పర్సన్ గాదిరాజు ప్రసాదరాజు శిబిరం దిగ్విజయంగా జరగడానికి ఎంతగానో కృషి చేశారని ఆయన అందించిన సేవలు మరువలేనివి అన్నారు. ఈ శిబిరానికి వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకట్ రాజు, గ్లోబల్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ నడింపల్లి రాంబాబు, సొసైటీ అధ్యక్షులు ముదునూరి రాంబద్ర రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ ముదునూరి రామరాజు, మాజీ ఎంపీపీ ఎస్.రాజు, ఎంపీటీసీ చిలువూరి బాబీరాజు, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ముదునూరి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని గురువారం కూడా నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

## నిత్య అన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి నిత్యా అన్నదాన పథకానికి బుధవారం భద్రాద్రి కొత్తగూడెం దమ్మపేట మండలం మందలపల్లికి చెందిన గారపాటి సూర్యనారాయణ, అనురాధ దంపతులు రూ.1,00,116 లు విరాళంగా సమర్పించారు. వీరికి ఆలయ అర్చకులు శేష వస్త్రములతో సత్కరించారు. దాతలకు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు.

# ప్రజాసేవ భావంతో ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలి



**– కాకినాడ సిటీ నియోజకవర్గ టౌన్,క్లస్టర్,యూనిట్,డివిజన్, బూత్ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవంలో వనమాడి కొండబాబు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు, ప్రజాసేవ భావంతో క్రమశిక్షణతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. స్థానిక సూర్య కళామందిరం నందు బుధవారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలికలు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, కాకినాడ సిటీ నియోజకవర్గ టౌన్, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల చేత ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పరిరక్షించేందుకు ప్రతి కార్యకర్త నిరంతరం కష్టపడడం జరుగుతుందని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నిత్య చైతన్యంతో పార్టీ భవిష్యత్తు కోసం కుటుంబాన్ని వదిలి కూడా పార్టీ అధికారం చేపట్టడం కొరకు నిరంతరము శ్రమించారని, తెలుగుదేశం పార్టీ బలం కార్యకర్తలేనని, గత పాలకులు ఎన్ని బెదిరింపులకు దౌర్జన్యాలకు గురిచేసిన కష్టసుఖాలను ఎదుర్కొని పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ సరి అయిన గుర్తింపు ఇచ్చి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు.

శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ కమిటీలు ప్రమాణ స్వీకారోత్సవ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ గౌరవం కల్పిస్తుందని, నిస్వార్థంగా, దీక్ష దక్షతులతో, అంకితభావంతో, పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అన్న ఎన్టీఆర్ ఆశయాలతో తెలుగుదేశం పార్టీ ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిశీలికలు దేశంశెట్టి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పండగ వాతావరణంలో నేడు కాకినాడ సిటీ నియోజకవర్గం నందు క్లస్టర్ టౌన్ యూనిట్ బూత్ డివిజన్ కమిటీ చేత ప్రమాణస్వీకారం నిర్వహించడం జరుగుతుందని

ప్రతి కార్యకర్త పార్టీ మరియు ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, నృసింహదేవర విశ్వనాథం, గ్రంధి నారాయణరావు, కొండమూడి సత్యనారాయణ, గదుల సాయిబాబా, వనమాడి మోహన వర్మ, మల్లిపూడి నాగదీపిక, అంబటి చిన్నా, తుమ్మల సునీత రమేష్, ఎ.వి.డి. మెంటారావు, పంతాడి రాజు, ఒమ్మి బాలాజీ, ఎస్.కె.రహీమ్, పలివెల రవి ఆనందకుమార్, చింతలపూడి రవి, కొల్లాబత్తుల అప్పారావు, చింతా పేర్రాజు, ఎం.ఎ.తాజుద్దీన్, అమన్ జైన్, బోనేపల్లి శ్రీనివాస్, పల్లా సురేష్, బంగారు సూర్యావతి, గుజ్జు దుర్గ, అంబటి క్రాంతి, సీకోటి అప్పలకొండ, గుజ్జుబాబు, కోపనాతి నాగ కుమారి, కొల్లు కుమారి, కలగా సువర్ణ, సంఘాని నాగేశ్వరరావు, వాసంశెట్టి చిట్టప్ప, తుమ్మల కొండలరావు, పెరుమళ్ల బలరాం తదితరులు పాల్గొన్నారు.

# మల్లేపల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** మల్లేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో మల్లేపల్లి సొసైటీ అధ్యక్షులు దిడ్డి వెంకటరాజు (చిన్న శ్రీను) ఆధ్వర్యంలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహన్ రావు పాల్గొని కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ అంజు కంటి ఆసుపత్రి మరియు ధర్మవరం వారిచే డాక్టర్ తేజ పర్యవేక్షణలో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతుందని అన్నారు. మల్లేపల్లి పరిసర గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరానికి వచ్చి ఉచితముగా కంప్యూటర్ పై కంటి పరీక్షలు చేయించుకుని, అవసరమైన వారికి అతి తక్కువ రుసుముతో కళ్ళజోడు ఇవ్వబడుతుందన్నారు. మరియు ఉచిత కంటి ఆపరేషన్ లు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ సింగులూరు వీర్రాజు, గ్రామ సర్పంచ్ బలిరెడ్డి వర లక్ష్మి గంగరాజు, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తెలగరెడ్డి భద్రరావు, కాటేపల్లి భద్రం, ఆత్మ కమిటీ డైరెక్టర్ బలిరెడ్డి గణేష్, వైద్య శిబిరం మేనేజర్ విజయ్, తణుకు దుర్గారావు,దార్లంక నూకరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నవంబర్ 14 నుండి 20 వరకు 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**– క్రీడలు, వ్యాచరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలు నిర్వహణ**



**పెరవలి మేజర్ న్యూస్ :** నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ముక్కామల గ్రామంలో ఉన్న శ్రీ ఇనపకోళ్ల రాఘవరావు మెమోరియల్ శాఖాగ్రంధాలయ అధికారి ఎం వెంకటేశ్వర్లు మేజర్ న్యూస్‌కు తెలియజేశారు. నవంబర్ 14వ తేదీన గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం మరియు బాలల దినోత్సవం నిర్వహిస్తామని నవంబర్ 15వ తేదీన పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశామని 16వ తేదీన గ్రంథాలయ ప్రముఖులకు నివాళి మరియు గ్రంథాలయ ఉద్యమం పై ఆహుతల ప్రసంగాలు ఉంటాయన్నారు. నవంబర్ 17వ తేదీన కవి సమ్మేళనం సెమినార్లు నిర్వహిస్తామన్నారు. నవంబర్ 18వ తేదీ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు ఆటలు పోటీలు వక్రత్వ వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలను నిర్ణయిస్తామన్నారు.

19వ తేదీన మహిళా సాధికారిత పై చర్చగోష్టి ఉంటుందన్నారు. నవంబర్ 20వ తేదీన అక్షరాస్యత దినోత్సవం మరియు గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు కార్యక్రమం ఉంటుందని ఆరోజు విజేతలకు బహుమతి ప్రధానం ఉంటుందని అన్నారు. ఇదేవిధంగా పెరవలి మండలంలో తీపర్రు గ్రామంలో ఉన్న శాఖా గ్రంథాలయంలో వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తీపర్రు గ్రంథాలయ అధికారిని పెచ్చేటి జయలక్ష్మి అన్నారు. పెరవలి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి కొండే వెంకటేశ్వర్లు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహణపై కమిటీ వేసి వారోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

## జిల్లాలో పుట్టుకతో వచ్చే గుండె జబ్బుల స్క్రీనింగ్ శిబిరంకు విశేష స్పందన

- **61 మంది పిల్లల ఆరోగ్య పరీక్షలు**
- **6 మందికి అత్యవసర శస్త్రచికిత్స అవసరం**
- **డిఎమ్‌హెచ్‌వో డా.కే.వెంకటేశ్వరరావు**
- **జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.పివివి సత్యనారాయణ**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం గవర్నమెంట్ జనరల్‌హాస్పిటల్‌లోని జిల్లా సత్వర చికిత్స కేంద్రంలో ఎన్‌హెచ్‌ఎం ఆర్‌బీఎస్‌కే కార్యక్రమం లో భాగంగా విజయవాడ ఇండో బ్రిటిష్ హాస్పిటల్ సహకారంతో చిన్నారుల గుండె సంబంధిత వ్యాధులపై బుధవారం ప్రత్యేక స్క్రీనింగ్ క్యాంపునిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం ద్వారా గుర్తించిన గుండె వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు స్క్రీనింగ్ నిర్వహించామన్నారు. చిన్న వయసులోనే ఈ రోగాలను గుర్తించడం ద్వారా పిల్లలకు సమయానుకూల చికిత్స అందించగలము" అన్నారు. గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.వి.వి సత్యనారాయణ మాట్లాడుతూ, "పిల్లల గుండె సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స చేస్తే, భవిష్యత్తులో వారు ఆరోగ్యకరమైన జీవితం గడపగలరు" అని తెలిపారు. శిబిరంలో మొత్తం 61మంది పిల్లలకు స్క్రీనింగ్ నిర్వహించగా,6 మందికి అత్యవసర శస్త్రచికిత్స అవసరమని తేలిందనీ జిల్లా ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హరిచంద్ర తెలిపారు. మిగిలిన 55 మంది పిల్లలకు అవసరమైన మందులు, తదుపరి వైద్య సలహాలు ఇండో బ్రిటిష్ హాస్పిటల్‌చే ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ కే.వెంకటేశ్వర రావు, డాక్టర్ పి.వి. సత్యనారాయణ, డాక్టర్ హరిచంద్ర, జిల్లా సత్వర చికిత్స కేంద్రం పీడియాట్రిషన్ డాక్టర్ ఇంద్రజ,ఇండో బ్రిటిష్ హాస్పిటల్ చిన్న పిల్లల గుండె నిపుణురాలు డాక్టర్ అనూష మరియు వైద్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## నేడు సామర్లకోటలో ఉచిత కంటి వైద్య శిబిరం

**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట పిఠాపురం రోడ్డులోని ఆంధ్ర బాప్టిస్ట్ చర్చిలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు సంఘ కాపరు రెవరెండ్ బీవి రాజు, సంఘ అధ్యక్షులు బిఎస్ వందనంలు చెప్పారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ పిఠాపురం సిఎంసి ఆసుపత్రి సహకారంతో స్థానిక ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండవ గంటల వరకు జరుగుతున్నట్టువారు చెప్పారు. ఈ శిబిరంలో కంటికి సంబంధించిన అన్ని వ్యాధులకు పరీక్షలు చేయడంతో పాటు ఆపరేషన్లో అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించనున్నట్టు చెప్పారు. అలాగే అవసరమైన వారికి కళ్ళజోళ్లను ఉచితంగా అందించనున్నట్టు చెప్పారు. సామర్లకోట పరిసర ప్రాంత ప్రజలు ఈ కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సంఘ నాయకులు తెలిపారు.

## కొండపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ సూరిబాబు మృతి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** కొండపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ కుంజం సూరి బాబు అనారోగ్యంతో మృతి చెందినట్లు ఏపీవో శ్రీని వాస్ తెలిపారు. మండల ంలోని కొండపల్లి గ్రామపంచాయతీలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధు లు నిర్వహిస్తున్న సూరిబాబు బుధవారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందాడన్నారు. సూరిబాబు భౌతిక గాయాన్ని ఏపీవో శ్రీనివాసు ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్‌తో కలిసి సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా రావలసిన ఎక్స్గ్రేషియా త్వరితన అందించడం జరుగుతుందని శ్రీనివాస్ మీడియాకు తెలిపారు.

# 100కుపైగా రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు






**– డాక్టర్ ముత్తా ఆదిత్యకృష్ణ**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఉభయగోదావరి జిల్లాల్లో తొలిసారిగా రోబో సహాయంతో వందకు పైగా మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలు నిర్వహించినట్లు ప్రముఖ ఎముకల వైద్య నిపుణులు, దేవాలయం వీధిలోని సిద్దార్థ హాస్పిటల్ అధినేత డాక్టర్ ముత్తా ఆదిత్యకృష్ణ చెప్పారు. బుధవారం ఆసుపత్రి ఆవరణలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలో ప్రత్యేక నైపుణ్యాన్ని సాధించిన తాను సిద్దార్థ ఆసుపత్రిలో ఇప్పటివరకు 2వేలకు పైగా ఈ తరహా శస్త్ర చికిత్సలు జరిపినట్లు చెప్పారు. ఉమ్మడి గోదావరిజిల్లాల్లో తొలిసారిగా ఈ శస్త్ర చికిత్సలో రోబోలను వినియోగించిన ఆసుపత్రి తమదేనన్నారు. ఈ రోబో సాయంతో వంద మోకాలి మార్పిడి శాస్త్రం చికిత్సలను పూర్తిచేసిన నేపథ్యంలో రానున్న రెండు నెలల పాటు తమ ఆసుపత్రిలో ప్రత్యేక పథకం క్రింద రూ.2 లక్షలకే రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జరీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోబో సాయంతో ఇప్పుడు మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సను మరింత వేగవంతంగా, ఖచ్చితత్వంతో నిర్వహించగలుగుతున్నట్లు తెలిపారు.

ప్రపంచ స్థాయి వైద్య సేవలు..కాకినాడ సిద్దార్థ ఆసుపత్రిలో ఇప్పుడు ప్రపంచ స్థాయి ఎముకలవైద్యం అందుబాటులో ఉందని, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్నుంచి కూడా కాకినాడలోని సిద్దార్థ ఆసుపత్రికొచ్చి పలువురు ఈ వైద్యం పొందుతున్నట్లు డాక్టర్ ఆదిత్యకృష్ణ పేర్కొన్నారు. ప్రజల జీవన శైలిలో మార్పుల కారణంగా చిన్న వయసులోనే మోకాళ్ళ నొప్పులు పెరుగుతున్నాయన్నారు.

రోబోటిక్ సర్జరీతో స్పష్టమైన ఫలితాలు..మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలో రోబో వినియోగంతో స్పష్టమైన ఫలితాలు సాధిస్తున్నామన్నారు. లోపల పరికరాల అమరికలో నూరు శాతం ఖచ్చితత్వాన్ని సాధిస్తున్నామన్నారు. తమ వద్దనున్న మిషో రోబో అత్యాధునిక పరిజ్ఞానం కలిగిందన్నారు. ఈ తరహా శస్త్ర చికిత్స తర్వాత 20 ఏళ్ళ వరకు ఎటువంటి ఇబ్బంది ఉండదన్నారు. అలాగే నడిచేటప్పుడు నొప్పి కలగదన్నారు. సహజమైన అనుభవంతోనే జీవన గమనం సాగుతుందన్నారు. అలాగే రోజువారి కార్యక్రమాలు, వ్యాయామాలకు కూడా ఎటువంటి ఇబ్బంది రాదన్నారు. రోబోటిక్ సాంకేతికతతో ఈ ఇబ్బందులన్నింటిని అధిగమించొచ్చన్నారు.

# నూతన సాంకేతిక పరిజ్ఞానంపై పాఠశాల విద్యార్థులకు అవగాహన




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమాల్లో భాగంగా కరకుదురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కరకుదురు గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం కార్యక్రమాలలో భాగంగా 5వ రోజు మధ్యాహ్నం పాఠశాల విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ మరియు మరియు నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల కెరీర్ గైడెన్స్ అంశంలో భాగంగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల స్టాటస్టిక్స్ అధ్యాపకులు మరియు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి అశ్విని మాట్లాడుతూవిద్యార్థుల లక్ష్యసాధనకు క్రమశిక్షణ, చిత్తశుద్ధి మరియు పరిశ్రమ చాలా ముఖ్యమని అన్నారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంపై ప్రతి ఒక్కరు పట్టు సాధించాలని తప్పుడు మార్గాల్లో ప్రయాణం చేయకూడదని వివరించారు.ఏ విధమైన ఉద్యోగాలకు ఏ విధమైన మార్గాలు ఎంచుకోవాలో తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాఠశాల విద్యార్థులకు ఎక్సెల్, వర్డ్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ వంటి అంశాలను తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, స్టేట్ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ ఎం సుధాకర్, యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ వి సత్యనారాయణ అభినందిరారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి అశ్విని, గ్రామస్తులు మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గంజాయితో పట్టుబడ్డ ముద్దాయిలు





**కాకినాడ, మేజర్ న్యూస్ :** 213.28 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు ముద్దాయిలను అరెస్ట్ చేసి రవాణా వాహనం, స్మార్ట్ఫోన్ మొత్తం రూ.16,71,400లు విలువగల సొత్తు స్వాధీనం చేసుకున్నామని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ తెలిపారు. జగ్గంపేట మండలం, రామవరం గ్రామం, రంగవల్లి నగర్ ఎదురుగా, వైజాగ్ నుండి రాజమండ్రి వైపు పోవు జాతీయ రహదారిపై తనిఖీలు చేస్తుండగా అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ను స్వాధీనం చేసుకుని మహమ్మద్ షాహిద్ (36), ఖోకాని గ్రామం, కటౌలి మండలం, ముజాఫర్నగర్ జిల్లా, ఉత్తరప్రదేశ్, రోహిత్ శర్మ (21), కటౌలి గ్రామం మరియు మండలం, ముజాఫర్నగర్ జిల్లా, ఉత్తరప్రదేశ్. ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద మొత్తం 213.28 కిలోల గంజాయి (99 ప్యాకెట్లలో ప్యాక్ చేయబడినది), ధర రూ.10,66,400లు విలువైన గంజాయి, అశోక్ లైలాండ్ గూడ్స్ వెహికిల్ (యుపి 12 బిటి 5652) విలువ రూ.6,00,000లు ఒక మరియు స్మార్ట్ఫోన్ విలువ రూ.5,000లు (మొత్తం విలువ రూ.16,71, 400లు) ముద్దాయిల వద్ద స్వాధీనం చేసుకున్నామ న్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పర్యవేక్షణలో పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు, సీఐ వైఆర్కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై టి.రఘునాథ రావు మరియు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.మరో కేసులో తాళ్ళూరు హనీ ధాబా వద్ద ఆగి ఉన్న బస్సులో గల బాగ్ నుండి సుమారు రూ.60,00,000లు విలువైన 624 గ్రాముల బంగారంతో ఉన్న బాగ్ గండేపల్లి మండలం, తాళ్ళూరు హనీ ధాబా వద్ద భోజనానికి దిగిన సమ యంలో చోరికి గురి అవ్వడం జరిగింది. విజయనగరంకు చెందిన ముగ్గురు పాత ముద్దాయిలు టి.నరసింహ, పి.తేజ, మహిందర్ లను అరెస్ట్ చేసి 624 గ్రాముల (5 జతలు బంగారు గాజులు, 44 జతల చేవిలిలు మొత్తం విలువ రూ.60,00,000లు) బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకోవడం జరిగినదని తెలిపారు.కార్యక్రమంలో ఎస్బి డిఎస్పీ కె.వి.వి.సత్యనారాయణ, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు, సీఐ వైఆర్కే శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై రఘునాథ రావు, గండేపల్లి ఎస్సై శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## రిజిస్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన డిఐజి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ జనరల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ (డీఐజీ) గా బాధ్యతలు చేపట్టి తదుపరి కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం రాజమహేంద్రవరం జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి, రికార్డు రూములను, రిజిస్టర్ కార్యాలయంలోని రికార్డులను, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఐజి సిహెచ్ జానకి దేవి మాట్లాడుతూ మూడు జిల్లాలలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలను తనిఖీ చేయడం జరుగుతుందని, ఈ రోజున రాజమహేంద్రవరం జిల్లా రిజిస్టర్ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించి రికార్డు రూములను, రికార్డులను పరిశీలించడం జరిగిందని, రికార్డులు తదితర వివరాలను సబ్ రిజిస్టర్ అడిగి తెలుసుకున్నారు. అన్ని సక్రంగానే ఉన్నాయని అన్నారు. కక్ష దారులకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకుని వారు ఇచ్చిన సమాధానంతో తృప్తి చెందారు. ప్రజలబరికి ఏ విధమైన అసౌకర్యాలు లేకుండా, ఏ విధమైన ఇబ్బందులు లేకుండా స్వచ్ఛందంగా రిజిస్ట్రేషన్ చేసుకునే వెలుసుబాటు రాష్ట్ర ప్రభుత్వం మనకు కల్పించిందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్టర్ ఆర్ సత్యనారాయణ, జాయింట్ సబ్ రిజిస్టర్ ఆర్ రాం బాబు, కే పుల్లం రాజు, సబ్ రిజిస్టర్ ఆఫీస్ సిబ్బంది ఉన్నారు.

## నిడదవోలును అద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం

**– మంత్రి కందుల దుర్గేష్**

**– నిడదవోలు మున్సిపాలిటీ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిద్దామని పిలుపు**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో నిడదవోలును అత్యద్భుత నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. బుధవారం నిడదవోలు పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నిడదవోలు మున్సిపాలిటీ 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నిడదవోలు మున్సిపాలిటీలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరిద్దామని తెలిపారు. నిరవద్యపురంగా పేరుగాంచిన నిడదవోలుకు గత వైభవం తీసుకొద్దామని అన్నారు. ప్రస్తుతం నిడదవోలు మున్సిపాలిటీ అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత స్థానంలో ఉందని త్వరలోనే నిడదవోలు నియోజకవర్గానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి రోడ్ల నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పదుల సంఖ్యలో ప్రజోపయోగ కార్యక్రమాలను చేపడదామని, అత్యంత సుందర పట్టణంగా నిడదవోలును చరిత్రలో నిలుపుదామని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అధికారులకు, కూటమి నాయకులకు పిలుపునిచ్చారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం చేసిన ఎమ్మెల్యే



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** రావులపాలెం మండలం దేవరపల్లిలో మంగళవారం పట్టా రాంబాబుకు చెందిన పెంకుటిల్లు అగ్నిప్రమాదానికి గురైంది. ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బుధవారం వారిని పరామర్శించి బియ్యం బస్తాతో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందించాలని అధికారులకు తెలిపారు.

# వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలు

**- పోటీల బ్రోచర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**
**- డిఈఓ ద్వారా అన్ని పాఠశాలలకు క్విజ్ వివరాలు పంపండి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** స్వామి వివేకానంద యువజన సమితి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్విజ్ 2026 పోటీల్లో పాల్గొని విద్యార్థులు వారిలోని సృజనాత్మకతను ప్రదర్శించే చక్కటి అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ కీర్తి పేర్కొన్నారు. కలెక్టరు ఛాంబర్ లో క్విజ్ 2026 బ్రౌచేర్ ను కలెక్టరు కీర్తి ఆవిష్కరించారు, వివేకానంద యువజన సమితి కార్యదర్శి మరియు క్విజ్ పోటీ నిర్వాహకులు సాలవ పంతుల రాఘువేంద్ర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగున్న ప్రతిభను గుర్తించివారిని ప్రోత్సహించడం ద్వారా స్వామి వివేకానంద యువజన సమితి చేస్తున్న కార్యక్రమాలు అభినందనియమని అన్నారు.క్విజ్ పోటి నిర్వహణలో జిల్లా విద్యా అధికారి అధికారి సహకారం తీసుకొని వారి ద్వారా అన్ని పాఠశాలలకు తెలియ చేయాలని కలెక్టర్ సూచించారు.క్విజ్ పోటీలలో జనరల్‌నాలెడ్జి, కరెంట్ అఫైర్స్,వివేకానంద రచనలుపై పోటీలను నిర్వహించనున్నట్లు కలెక్టర్‌కు వివేకానంద యువజన సమితి కార్యదర్శి మరియు నిర్వాహకులు రాఘవేంద్ర రావు వివరించారు. మూడు కేటగిరీలలో పాఠశాల స్థాయిలో పోటీలను నిర్వహించనున్నట్లు,ఆయా విభాగాల్లో గెలుపొందిన విజేతలకు 2026 జనవరి 12వ తేదీన వివేకానంద స్వామీ జయంతి సందర్భంగా లాప్‌టాప్ తదితర బహుమతులు అందజేయ్యనున్నట్లు తెలియ చేశారు. ఎస్.రాఘువేంద్రరావు వివరాలు తెలియ చేస్తూ, వివేకానంద క్విజ్ 2026 లో 6నుండి10 వరకు తరగతుల విద్యార్థులకు తరగతి వారిగా నాలుగు దశల్లో స్క్రీనింగ్, ప్రాథమిక,సెమీ ఫైనల్స్ మరియు ఫైనల్స్ విధానంలో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా తరగతుల విద్యార్థులకు వారి తరగతి సబ్జెక్టులతో పాటుగా జనరల్ నాలెడ్జి, కరెంట్ అఫైర్స్, వివికానంద సాహిత్యం వంటి అనేక అంశాల్లో ప్రశ్నలు ఉంటాయని తెలియ చేశారు..ఇతర వివరాలకు 9441781525కు సంప్రదించాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అయినట్లు,విజేతలకు అనేక విలువైన బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు.పిలిమనరీ టెస్ట్‌కు ఎంపిక అయినవారికి వెయ్యి రూపాయలు విలువైన కౌటిల్య ఎడ్యుకేషన్ యాప్‌ఉచితంగాఇవ్వబడునని పేర్కొన్నారు.ఎంపిక విధానంలో కనీసం వందమంది ఉన్న ప్రతి విద్యాసంస్థకు స్క్రీనింగ్ పరీక్షలు ఆయా పాఠశాలల్లో, సంస్థలోనే నిర్వహించబడుతుందని రాఘువేంద్ర రావు తెలియ చేశారు.స్క్రీనింగ్ టెస్ట్‌లో పాల్గొన్న ప్రతీపది మంది విద్యార్థుల్లో ఒకరు పిలిమనరి టెస్ట్‌కు ఎంపిక అవుతారని రాఘువేంద్రరావు తెలిపారు

# ఆదిత్య యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ "మేరీ జ్యోతి"కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** ఆదిత్య యూనివర్సిటీ ఇంగ్లీష్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న "మైలా బత్తుల మేరీ జ్యోతి"ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గుంటూరు నుండి డాక్టరేట్ సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫెసర్ డా.సి. గ్రేస్ ఇందిర నేతృత్వంలోని "మైలా బత్తుల మేరీ జ్యోతి" " సమర్పించిన "థీసిస్ శీర్షిక: "ఎఫెక్టివ్ నెస్ ఆఫ్ మోడరన్ టీచింగ్ టెక్నిక్స్ ఇన్ ద ఎన్హెన్సమెంట్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ స్కిల్స్," అనే అంశంపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పొందారని తెలిపారు. "డా."మైలా బత్తుల మేరీ జ్యోతి" భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆదిత్య అధినేత, యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ ప్రో.ఛాన్సలర్. డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్. ప్రో. ఎం.బి. శ్రీనివాస్. ప్రో. వైస్ ఛాన్సలర్. డా.ఎస్. రమాశ్రీ, డాక్టర్ ఆదిరెడ్డి రమేష్, డా.రవి తంగజన్, రిజిస్ట్రార్ డా జి.సురేష్, విభాగాది,పతి. డా.ఎల్వామలార్ ఎన్. మరియు వివిధ విభాగాల విభాగాధిపతులు ఉపాధ్యాయ సిబ్బంది "డా. మైలా బత్తుల మేరీ జ్యోతి"కు అభినందనలు తెలిపారు.

# ఆదివాసీ భూములు ఆక్రమణపై చర్యలకు డిమాండ్



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ, ఆదివాసీల భూములు ఆక్రమించి తప్పుడు పద్ధతిలో పట్టాలు చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని రంపచోడవరం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు ఫిర్యాదు చేసారు.

ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ మరియు ఆదివాసి భూములను ఆక్రమించుకొని ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా తప్పుడు మార్గంలో పట్టాలు చేయించుకుంటున్న నాన్ ట్రైబల్స్‌పై ఎల్‌టిఆర్‌పి చట్టం కింద కేసు నమోదు చేయాలని కోరుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్ రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో, సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీ చట్టాలు అమలులో ఉన్నప్పటికీ రెవెన్యూ, పంచాయతీ అధికారులు తీరు, నిర్లక్ష్యం వలన ప్రభుత్వ ఆదివాసీ భూములు కబ్జాలకు, అన్యాక్రాంతానికి గురవుతున్నాయన్నారు. స్థానిక అధికారులు చట్టాలు అమలు చేయడంలో విఫలమవుతున్నారని ఆయన విమర్శించారు. ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని, అదేవిధంగా ఆదివాసీ భూములను నాన్ ట్రైబల్స్ కబ్జా నుంచి విడిపించి ఆదివాసులకు ఇప్పించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పలుచోట్ల ఎల్‌టిఆర్‌పి కేసులు నడుస్తున్నప్పటికీ ఆ భూములపై నాన్ ట్రైబల్స్ ఆదివాసులను బినామీలుగా పెట్టుకొని దౌర్జన్యానికి దిగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. అసలైన భూ యాజమాన్యాలు పక్షాన ఆదివాసి సంక్షేమ పరిషత్ పోరాటం చేస్తుంటే కొంతమంది వైఎస్‌ఆర్సిపి పార్టీ పేరు చెప్పి బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పై బెదిరింపులకు దిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఎప్పుడు కూడా ఆదివాసి చట్టాలు పరిరక్షణ కోసం హక్కుల సాధన కోసం పనిచేస్తుందని ఆదివాసులు కూడా ఆదివాసి సంక్షేమ పరిషత్ పోరాటానికి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఎవరు ఎటువంటి బెదిరింపులకు పాల్పడిన అటువంటి తాటాకు చప్పులకు ఆదివాసి సంక్షేమ పరిషత్ భయపడదని, కబ్జాలో ఉన్న ఆదివాసి భూములు విడిపించేదాకా అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను ప్రభుత్వానికి ఇప్పించేదాకా ఉద్యమం చేస్తూనే ఉంటామని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ప్రభుత్వం కూడా ఏజెన్సీ చట్టాలు పరిరక్షించడంలో చిత్తశుద్ధి చూపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ఆల్ ది బెస్ట్ కైవల్యా

**- అంతరిక్ష యాత్రకు ఎంపికైన కైవల్య రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు**
**- నిడదవోలు టౌన్ రోటరీ ఆడిటోరియంలో మంత్రి కందుల దుర్గేష్‌ను కలిసిన ఆస్ట్రోనాట్ అభ్యర్థి కుంచాల కైవల్య రెడ్డి**
**- ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' నుండి అందుకున్న లెటర్‌ను పరిశీలించిన మంత్రి దుర్గేష్**



**నిడదవోలు, మేజర్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన విద్యార్థిని కుంచాల కైవల్యా రెడ్డి నాసా ప్రతిష్టాత్మకమైన ఇంటర్నేషనల్ ఎయిర్ అండ్ స్పేస్ ప్రోగ్రాం(ఐఏఎస్పీ)కి ఎంపిక కావడంపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. కుంచాల కైవల్య రెడ్డి తన తల్లిదండ్రులతో పాటు బుధవారం మంత్రి కందుల దుర్గేష్ ను నిడదవోలు టౌన్ రోటరీ ఆడిటోరియంలో కలిశారు. ఈ సందర్భంగా తాను సాధించిన రికార్డులను కైవల్య మంత్రి దుర్గేష్ కు వివరించగా చిన్న వయస్సులోనే ప్రతిభ చాటుకొని పదుల సంఖ్యలో రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. కైవల్య ఎంపిక నిడదవోలుకే కాకుండా, ఆంధ్రప్రదేశ్, తెలుగు రాష్ట్రాలకు, దేశానికి గర్వకారణమని ఆయన అన్నారు.ఈ నేపథ్యంలో ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్'నుండి కైవల్యకు అందిన లెటర్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరపున చిన్నప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న చిన్నారిని అభినందిస్తూనే వ్యోమగామి కావాలన్న కైవల్య కల నెరవేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్ లో ఖగోళ శాస్త్రవేత్తగా ఎదిగి దేశానికి సేవలందించాలని సూచించారు. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే వ్యోమగామి శిక్షణకు ప్రపంచ వ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా.. 150 మంది మాత్రమే అర్హత సాధించారు. వారిలో కైవల్య రెడ్డి ఉండటం విశేషం. ఈ శిక్షణ నాలుగేళ్లపాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా కైవల్యకు మంత్రి కందుల దుర్గేష్ ఆల్ ది బెస్ట్ చెప్పారు.

## ఎర్రంపాలెంలో చిరుధాన్యాలు వాటి ఉత్పత్తులపై శిక్షణా కార్యక్రమం





**గండేపల్లి, మేజర్ న్యూస్ :** యర్రంపాలెం గ్రామంలో వ్యవసా య శాఖ జిల్లా వనరుల కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహి ంచిన చిరుధాన్యాలు వాటి ఉత్పత్తులు శిక్షణ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ముత్యాల దుర్గారావు అధ్యక్షతన ముఖ్య అతిథిగా జగ్గంపేట ఎడిఎ జీ.శ్రీనివాస్ మరియు పెద్దాపురం డిఆర్సి ఏడీఏ గిరి మాలకొండయ్య రైతులకు చిరుధాన్యాలు వాటి యొక్క ఉత్పత్తుల తయారీ ఏ విధంగా మార్కెటింగ్ చేసుకోవాలో రైతులకు తెలియపరిచారు. చిరుధాన్యాలు వాడటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను సవివరముగా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో డి సంజయ్ కుమార్ గండేపల్లి మండల వ్యవసాయ అధికారి జె.లక్ష్మి వ్యవసాయ విస్తరణ అధికారి ఈ చంద్రమౌళి , పార్టి ప్రెసిడెంట్ ముత్యాల భాస్కరరావు మరియు, బిక్కిన వెంకట్రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు జాన్ క్రిస్టోఫర్, శ్రీను, సురేఖ గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా వైసీపీ ప్రజా ఉద్యమం




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పేద, అట్టడుగు బడుగు బలహీనవర్గాల విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎంపీ వంగా గీత విశ్వనాథ్ అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేస్తూ పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వంగా గీత విశ్వనాథ్ ఆధ్వర్యంలో పిఠాపురం పట్టణంలో ప్రైవేట్ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమం, శాంతియుత నిరసన ర్యాలీని బుధవారం చేపట్టారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి పాదయాత్రగా బయలుదేరి కోట గుమ్మం సెంటర్, మున్సిపల్ కార్యాలయం, చర్చ్ సెంటర్, స్టేట్ బ్యాంకు రోడ్, వన్ వే రోడ్, బంగారమ్మ తల్లి రావిచెట్టు సెంటర్ మీదుగా పాడా కార్యాలయానికి చేరుకుని పాడా కార్యాలయంలో ఏపీడి వసంత మాధవి కి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వంగా గీతా విశ్వనాథ్ మాట్లాడుతూ... పేద విద్యార్థులకు డాక్టర్ విద్యను దూరం చేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేయడం తగదని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసే తీరుకు నిరసనగా... పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి గారు ఇచ్చిన పిలుపుమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. డాక్టర్ కావాలన్నది పేద విద్యార్థుల కలని, అటువంటి కలను నిజం చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కాలేజీలను రాష్ట్రానికి తీసుకు వచ్చారని, అందులో ఐదు కాలేజీలను ప్రారంభించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న కలను నిజం చేసే మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం సరైన పద్ధతి కాదని, 66 సంవత్సరాల లీజు పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కట్టబెట్టడం అంటే 66 సంవత్సరాలు పాటు పేద విద్యార్థులను డాక్టర్లు కాకుండా అడ్డుకోవడమేనని ఆరోపించారు. కూటమి ప్రభుత్వ చేపట్టే ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో... పిఠాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఐక్యూ 15 ప్రీ-బుకింగ్ నవంబర్ 20 నుంచి ప్రారంభం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** హై-పర్ఫార్మెన్స్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ, తన తాజా ఫ్లాగ్‌షిప్ ఐక్యూ 15 ను నవంబర్ 26న భారత మార్కెట్‌లో విడుదల చేయనుంది. ప్రీమియం పనితీరు, ఆధునిక కెమెరా, సాఫ్ట్‌వేర్, ఏఐ సామర్థ్యాలు, దీర్ఘకాలిక బ్యాటరీ లైఫ్‌తో ఈ ఫోన్ కొత్త ప్రమాణాలను సృష్టించబోతోంది. ప్రీ-బుకింగ్ నవంబర్ 20 నుంచి ప్రారంభమవుతుంది. కస్టమర్లు రూ.1000 రిఫండబుల్ అమౌంట్ చెల్లించి ప్రయారిటీ పాస్ పొందవచ్చు. దీని ద్వారా ఉచిత ఐక్యూ టీడబ్ల్యూఎస్ 1ఈ ఇయర్‌బడ్స్, 12 నెలల అదనపు వారంటీ వంటి ప్రత్యేక ప్రయోజనాలు లభిస్తాయి. పరిమిత సంఖ్యలో పాస్‌లు మాత్రమే అందుబాటులో ఉంటాయి. డిస్‌ప్లే పరంగా ఐక్యూ 15లో శామసాంగ్ 2కే ఎం14 ఎల్ఈఏడీ, ఓఎల్ఈఏడీ డిస్‌ప్లేను ఉపయోగించారు. ఇది ఆండ్రాయిడ్ ఫోన్లలో తొలిసారి. ఇది 2కే రిజల్యూషన్, 144హెచ్జెడ్ అడాప్టివ్ రిఫ్రెష్ రేట్, 6000 నిట్స్ లోకల్ పీక్ బ్రైట్‌నెస్‌తో భారతదేశంలోనే అత్యంత ప్రకాశవంతమైన డిస్‌ప్లేగా నిలుస్తోంది. డాల్బీ విజన్, ట్రిపుల్ అంబియంట్ లైట్ సెన్సర్లు మరింత సహజమైన, లైవ్ విజువల్ అనుభవాన్ని అందిస్తాయి. పర్ఫార్మెన్స్ పరంగా ఈ ఫోన్‌లో స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ జెన్ 5 ప్రాసెసర్ ఉంది.

అండ్రాయిడ్ 16 ఆధారిత అరిజన్ఓ ఎస్ 6తో పని చేసే ఇది 4 మిలియన్ కంటే ఎక్కువ స్కోర్ సాధించింది. 5 ఏళ్ల ఓఎస్ అప్‌డేట్‌లు, ఏడేళ్ల సెక్యూరిటీ సపోర్ట్‌తో ఇది ఐక్యూ అత్యంత ఫ్యూచర్-రెడీ ఫోన్‌గా నిలుస్తోంది. సూపర్ కంప్యూటింగ్ చిప్ క్యూ3. 8కే వీసీ కూలింగ్ సిస్టమ్ రే ట్రేసింగ్ టెక్నాలజీ వంటి ఫీచర్లు గేమింగ్‌ను మరింత రియలిస్టిక్‌గా చేస్తాయి. కెమెరా విభాగంలో, ఇది 50ఎంపీ ట్రిపుల్ కెమెరా సిస్టమ్ (సోనీ ఐఎంఎక్స్ సోనీ 921 మెయిన్ సెన్సార్, 50ఎంపీ పెరిస్కోప్ టెలిఫోటో, 50పీ అల్ట్రా వైడ్) మరియు 32ఎంపీ ఫ్రంట్ కెమెరాతో వస్తుంది. పవర్ పరంగా, 7000 ఎంఏహెచ్ బ్యాటరీ, 100డబ్ల్యు ఫ్లాష్ ఛార్జ్, 40డబ్ల్యు వైర్‌లెస్ ఛార్జింగ్ సపోర్ట్ లభిస్తుంది. ఈ ఫోన్ రెండు వేరియంట్లలో అందుబాటులో ఉంటుంది.

# ఎన్నికల అధికారులకు వీడియో పునశ్చరణ శిక్షణ



**శంఖవరం, మేజర్ న్యూస్ :** శంఖవరం మండలంలోని అందరు బూత్ స్థాయి ఎన్నికల అధికార్లు, పర్యవేక్షకులకూ కలిపి దృశ్య, శ్రవణ మాధ్యమం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల ప్రత్యేక తీవ్రమైన 2026 -2027 పునశ్చరణ శిక్షణను బుధవారం నిర్వహించింది. స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో ఉదయం 11 నుండి 12 గంటల వరకు ఉప తాహసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది. ఒక నిర్దిష్ట అధికార పరిధిలోని నిర్దిష్ట ఎన్నికలకు ఓటు వేయడానికి అర్హులైన వ్యక్తుల జాబితాలను రూపొందించి సంకలనం చేయడం, ఈ జాబితాల సాధారణ విభజన ప్రధానంగా పోలింగ్ ప్రదేశాల్లో ఎన్నికల అధికారుల విధులు, ఇంకా పలు అంశాలపై ఎన్నికల సంఘం పునశ్చరణ చేసింది. ఎన్నికల అధికారులకు తగు మార్గనిర్దేశం చేసింది. ఈ సందర్భంగా ఉప తాహసిల్దార్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ... మండలంలోని ఐదుగురు ఎన్నికల పర్యవేక్షకుల పర్యవేక్షణలో ప్రతీ బూత్ స్థాయి ఎన్నికల అధికారీ కూడా ప్రతీ ఓటరు ఇంటికీ ఒకటికి రెండు సార్లు ఓటర్ల జాబితాలోని ఓటర్ల పేర్లను పరిశీలించి నిర్ధారణ చేయాలి అన్నారు. అవసరమైన ఓటర్ల విషయంలో మార్పులు, చేర్పులు, సవరణలను అంతర్జాలంలో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించినట్టు నిర్దిష్టమైన సమయానికి ఓటర్ల మ్యాపింగ్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికార్లు అందరికీ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు.

ఈ పునశ్చరణ శిక్షణలో పాల్గొన్న అందరు ఎన్నికల అధికార్లు అందరికీ ప్రత్యేకంగా వారి హాజరును నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఓటర్ల నమోదు అధికారి నాగం సూర్య వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐఎంఎల్ లిబరేషన్ 9వ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్ :** ఏలేశ్వరం పట్టణంలోని సీపీఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్రకమిటీ సమావేశం రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారురావు అధ్యక్షతన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సభ్యులు వి.శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కామ్రేడ్ శంకర్ మాట్లాడుతూ డిసెంబర్ 6,7 తేదీల్లో కడపలో జరుగు పార్టీ రాష్ట్ర తొమ్మిదో మహాసభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. అలాగే మహాసభల ద్వారా పార్టీ గత కాలపు పోరాటాలను సమీక్షించుకుని, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. అలాగే రాష్ట్రంలో ప్రజలు జీవన స్థాయిపై తీవ్ర ప్రభావం చూపుతున్న నిరుద్యోగం, వ్యవసాయ సంక్షోభం, విద్యా ఆరోగ్య రంగాల పతనం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వంటి అంశాలపై పార్టీ విస్తృత ప్రజా ఉద్యమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏగుపాటి అర్జునరావు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురం ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారిణిపై చర్యలు

**- వైద్యాధికారిణి సుజాతను డిసిహెచ్‌ఎస్‌కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ సుజాతను కొవ్వూరు డిసిహెచ్‌ఎస్‌కు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల జరిగిన ప్రసూతి మరణం పై పెద్ద ఎత్తున డాక్టర్ సుజాత పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆపరేషన్ చేయాల్సిన గర్భిణీ స్త్రీకి ఫ్రీ డెలివరీ కోసం ప్రయత్నించారని, ఫ్రీ డెలివరీల రికార్డుల కోసమే అంటూ బంధువులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జిల్లా ఉన్నతాధికారులు వైద్య శాఖ అధికారులతో కలిసి కమిటీని ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఆ కమిటీ నివేదిక ఆధారంగా... మరియు తదుపరి ఆదేశాలు వచ్చేవరకు శాఖా పరమైన చర్యలలో భాగంగా డాక్టర్ సుజాతను పూర్వపు డి సిహెచ్ఎస్ కొవ్వూరుకు అటాచ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించి సహాయం అందించిన ఎస్ఐ చినబాబు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని జడ్డంగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మిర్యాలవీధి గ్రామంలో ఒక కుటుంబం నివాసముంటున్న తాటాకు ఇల్లు ప్రమాదశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయి, ఆ కుటుంబం నిరాశ్రయులుగా మారారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న జడ్డంగి సబ్ఇన్‌స్పెక్టర్ చినబాబు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబానికి జడ్డంగి పోలీస్‌శాఖ తరఫున నిత్యావసర సరుకులు, దుస్తులు అందజేయడం జరిగింది.

అలానే ఆ కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, పోలీసులు ప్రజల సేవలో ఎల్లప్పుడూ ముందుంటారన్నారు.